ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 26, మే 2023 8 పేజీలు

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకో వాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్ అన్నారు.

2 లో..

## క్రీడారంగ అభివృద్ధి కోసం సిఎం కప్



రాష్ట్ర మంత్రి డా.వి.శ్రీనివాస్ గౌడ్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

క్రీడారంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సిఎం కప్ 2023 క్రీడా పోటీలను నిర్వహిస్తుందని రాష్ట్ర ఆబ్కారీ, మద్యపాన నిషేద, క్రీడా యువజన సేవలు, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్కసుమన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి ఛైర్మన్ అంజనేయగౌడ్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ బి. రాహుల్, మంచిర్యాల, బెల్లంపల్లి శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి హజరయ్యారు.

వివరాలు 2 లో..

# క్రీడా పోటీలు





## వరిధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలని....

# రైతుల... ఆందోళన

2 లో..



కలెక్టర్ కార్యాలయంలో అడిషినల్ కలెక్టర్‌కు రైతుల వినతి

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన రైతులకు సంబంధించిన వరిధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలని, కొనుగోళ్లు జరిపిన వరిధాన్యంను లారీల ద్వారా వెంటనే తరలించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.

వివరాలు 2 లో..

## 'గిరి వికాసం' పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా

# అమలు చేయాలి



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

... జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త :*

రైతుల సంక్షేమం కోసం, అభివృద్ధి కొరకు చేపట్టిన గిరి వికాసం పథకాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్‌తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో గిరి వికాసం పథకం అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గిరి వికాసం పథకాతన్ని పకడ్బందీగా అమలు చేయాలని, జియో లాజికల్ సర్వే వెంటనే పూర్తి చేసి బోర్లు, వ్యవసాయ బావులు తవ్వించి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి రైతులు వ్యవసాయ సాగు చేసుకునే విధంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్

## అంగరంగ వైభవంగా

# గౌడ కులస్థుల.. ఆత్మీయ సమ్మేళనం

2 లో..

*మంచిర్యాల, ప్రభాతవార్త*

మంచిర్యాల మే 25 తర్వాత మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం తిమ్మాపూరలోని పద్మావతి కాలనీలో ఉన్న ఎన్‌వి ఫంక్షన్ హాల్‌లో జరిగిన గౌడ కులస్థుల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా ప్రతి మండలాలు గౌడ కులస్థులు రావడం జరిగిందని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మున్సిపల్ వైస్ ఛైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ అన్నారు.



# క్రీడారంగ అభివృద్ధి కోసం సిఎం కప్ క్రీడా పోటీలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ క్రీడారంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేసే దిశగా కళాశాలలు, పాఠశాలలు, గురుకులాలలను ప్రారంభించి విద్యను అందించడం జరుగుతుందని, వ్యవసాయ రంగ అభివృద్ధిలో భాగంగా రైతుబంధు, రైతు భీమా పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని, దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. దేశంలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఆ దిశగా రాష్ట్రంలోని దాదాపు 16వేల గ్రామలలో తెలంగాణ క్రీడా ప్రాంగాణాలను ఏర్పాటు చేయడం జరిగిందని నియోజకవర్గానికి ఒక స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసు కుంటున్నామని, ఇప్పటికే 55 స్టేడియంలో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. క్రీడాకారులకు అందించే నగదు పురస్కారాన్ని పెంచడం జరిగిందని, అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఉన్నత స్థాయి ఉద్యోగం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ఠాగూర్ స్టేడియంను జిల్లా స్పోర్ట్స్ అథారిటి స్టేడియంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని, బెల్లంపల్లి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్టేడియంను ఏర్పాటు చేసేందుకు అధికారులతో ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. సిఎం కప్ కార్యక్రమం కొనసాగుతుందని, జిల్లా నుంచి అత్యుత్తమ ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో యువత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత దేశంలో రాష్ట్రాలన్ని తెలంగాణ వైపు చూస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, అనేక భారీ సంస్థలు పరిశ్రమల స్థాపనకు రాష్ట్రానికి వస్తున్నాయని, అనేక పరిశ్రమలకు రాష్ట్రం హబ్‌గా మారిందని అన్నారు. ప్రభుత్వ విప్ చెన్నూర్ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లో గల ఠాగూర్ స్టేడియంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటి స్టేడియంగా మార్చేందుకు అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. గతంలో ఖనిజ సంపద, ప్రజలతో కళకళలాడిన రామకృష్ణాపూర్ పట్టణానికి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. 30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఠాగూర్ స్టేడియం ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎంతోమంది క్రీడాకారులు క్రీడలలో రాణించారని, రక్షణ శాఖతో పాటు అనేక ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు సాధించారని అన్నారు. క్రీడ రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ఈ నెల 15 నుండి 17వ తేదీ వరకు మండల స్థాయిలో, 22 నుండి 24వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. 18 క్రీడలలో 133 విభాగాలలో దాదాపు 3వేల మంది క్రీడాకారులు 18 మండలాల నుండి పోటీలకు హాజరయ్యారని, ఈ నేపథ్యంలో పోటీల కొరకు 1ఫుట్‌బాల్, 2కబడ్డీ, 2వాలీబాల్, 2ఖోఖో కోర్టులు, 1రన్నింగ్ ట్రాక్, 1 బాస్కెట్‌బాల్, 1 హ్యాండ్ బాల్ కోర్టులు, బాక్సింగ్, రెజ్లింగ్ రింగులు, టేబుల్ టెన్నిస్ ఏర్పాట్లు చేయడం జరిగిందని, పోటీలకు హాజరైన క్రీడాకారులు, శిక్షకులకు భోజన వసతి, త్రాగునీరు కల్పించడం జరిగిందని, ఒక మొబైల్ మెడికల్ వ్యాన్, మొబైల్ మూత్రశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 3రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయడంలో అధికారుల కృషి అభినందనీయమని అన్నారు. గోదావరి, ప్రాణహిత నదీ పరివాహక ప్రాంతాలు కలిగిన మంచిర్యాల జిల్లాలో క్రీడాకారులకు చైతన్యంగా ఉండేందుకు సహజ శక్తి ఉంటుందని, ఈ ప్రాంతంపై దృష్టి సారిస్తే జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయవచ్చని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తిగా తీసుకొని మళ్లీ నిర్వహించే సిఎం కప్ క్రీడా పోటీలకు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికుల కార్పొరేష్ చైర్మన్ పల్లె రవికుమార్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ, మున్సిపల్ చైర్మన్ జంగం కళ, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలని రైతుల ఆందోళన

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన రైతులకు సంబంధించిన వరిధాన్యం కొనుగోళ్ల వేగం పెంచాలని, కొనుగోళ్లు జరిపిన వరి ధాన్యంను లారీల ద్వారా వెంటనే తరలించాలని ఆందోళన కార్యక్రమం నిర్వ హించారు. కొనుగోళ్లు చేసిన వరిధాన్యం సెంటర్లలోనే నిలువ ఉంచడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన సుమారు 250 మంది రైతులు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం అదనపు కలెక్టర్ రాంబాబుకు రైతులు వినతిపత్రం అందజేశారు. స్పందించిన అడిషనల్ కలెక్టర్ రాంబాబు వెంగ్వాపేట్ గ్రామాన్ని సందర్శించి కొనుగోళ్లు వేగవంతం జరిపి, లారీల ద్వారా ధాన్యాన్ని వెనువెంటనే తరలించాలని అధికారులకు సూచించారు. రైతులు మాట్లాడుతూ కాంట్రాక్టర్ అలసత్వంతో కొనుగోళ్లు చేసిన ధాన్యం సెంటర్ల లోనే నిలువ ఉండడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం మొత్తం తడిసిపోయి ముద్దవుతున్నాయని రైతులు మండి పడుతున్నారు. గతంలో ఆర్డీవో, తహసిల్దార్, అధి కారులు కలిసి ధాన్యం సెంటర్లను సందర్శిస్తూ అక్కడి పరిస్థితిపై వెంటనే స్పందించి ఇతర రాష్ట్రాలకు వెళ్తున్న లారీలను ఆపిమరి ధాన్యంను తరలించారని పేర్కొన్నారు. ఇటీవల వెంగ్వాపేట్ గ్రామాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు సంద ర్శించినా కూడా అధికారులు అలసత్వం వహించడం విడ్డూరంగా ఉందన్నారు. వర్షాలు పడుతున్న తరుణంలో ధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పినా కూడా ధాన్యం తడిసి పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత పరిస్థితులు, వాతావరణంను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే ధాన్యాన్ని కొనుగోళ్ల సెంటర్ల నుంచి తరలించాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పుల గంగయ్య, విడిసి వెంగ్వాపేట్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను

# వేగవంతం చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల కొరకు ఏర్పాటు చేసిన ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ల చెక్ పోస్టులు, హాజీపూర్ మండలంలోని వేంపల్లి, కాసిపేట మండలంలోని సోమగూడెం, మందమర్రి మండలంలోని సారంగాపూర్, పుటిమడుగులలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరిగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వమే వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుతోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించాలని, నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైతుల వివరాలను ట్యాబ్‌లలో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం రైస్ మిల్లులకు తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్లు లారీలను అవసరమైన మేరకు సమకూర్చే విధంగా దృష్టి సారించాలని తెలిపారు.

## అంగరంగ వైభవంగా గౌడకులస్థుల ఆత్మీయ సమ్మేళనం తరలివచ్చిన జిల్లా గౌడ కులస్థులు

### -పాల్గొన్న రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్

మంచిర్యాల, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** మంచిర్యాల మే 25 తర్వాత మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం తిమ్మాపూరలోని పద్మావతి కాలనీలో ఉన్న ఎన్‌వి ఫంక్షన్ హాల్‌లో జరిగిన గౌడ కులస్థుల ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా ప్రతి మండలాలు గౌడ కులస్థులు రావడం జరిగిందని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ అన్నారు. ముందుగా సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ని ఘనంగా సన్మానించిన గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల మేఖేష్ గౌడ్. అనంతరం గౌడ కులస్థుల సంఘ భవనం కోసం మంత్రిని అడగడం జరిగిందని అన్నారు. వెంటనే బాల్కసుమన్ రామకృష్ణాపూర్‌లో గౌడ కులస్థుల కోసం స్థలాన్ని ఇవ్వడానికి తనవంతు సహాయ సహాకారాలు అందిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల కోసం అడగడం జరిగిందని బాల్క సుమన్ అన్నారు. మంత్రి శ్రీనవాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్థుల కోసం ఎన్నో సబ్సిడీలు ఉపాధి కోసం రిజర్వేషన్ కల్పించిందని ట్యాంక్ బండ్ పక్కన నీరాని కూడా అమ్మడం జరుగుతుందని అన్నారు. దీనికి ప్రజలను ఎంతో ఆదరణ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మాజీ ఎమ్మెల్సీ పురాణ సతీష్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, చైర్మన్ ఆంజనేయులు గౌడ్, పల్లె రవికుమార్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రవీణ్, మంచిర్యాల మాఈజ మున్సిపల్ చైర్మన్ వసుంధర, వివిధ మండలాల నుంచి వచ్చిన గౌడ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుమ

# విద్యార్థులకు పురస్కారాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కురుమ ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీ డియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుమ విద్యా ర్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జెట్ల రాజారాం మాట్లాడుతూ కురుమ విద్యార్థులు విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని, బాలికల విద్యకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో కురుమ సంఘ భవనంకు స్థలం మంజూరు చేయాలన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి , వర్ధంతి వేడుకలను అధికారికంగా



నిర్వహించినందున తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జీవితగాథ, ఆత్మ బలిదానాన్ని పాఠ్య పుస్తకాల్లో పాఠంగా ముద్రించాలని కోరారు. జిల్లాలో కురుమలకు రాజకీ యాల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాల న్నారు. ఈ కార్యక్రమలో కురుమ సంఘ సభ్యులు లింగన్న, రమాదేవి, సంజీవ్, సాయినాథ్, దేవన్న, భోజారాం, మల్లేష్, భోజన్న, అవర్గ ముత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీపార్టీలో పలువురు యువకుల చేరిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్ నాయకత్వంలో దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన చవాన్ రాజశేఖర్, రాథోడ్ శ్రీనివాస్‌లు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తాము కేజ్రీవాల్ ఎజెండా నచ్చి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్, ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్ పనితనం బాగుందని, దానినుంచి ప్రేరణ పొంది పార్టీలో చేరడం జరిగిందన్నారు. సయ్యద్ హైదర్ నాయకత్వంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న పనులు చాలా బాగున్నాయని పేర్కొన్నారు. వారు చేస్తున్న పనులు ప్రతీ ఒక్కరికి స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. అనంతరం సయ్యద్ హైదర్ మాట్లాడుతూ పార్టీ కోసం తామందరం నిస్వార్థంగా పనిచేసి పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తమకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ టౌన్ కోఆర్డినేటర్ రవీందర్, కో కోఆర్డినేటర్ సోషల్ మీడియా ఇంచార్జి మహమ్మద్ ముషీఫ్, నిర్మల్ టౌన్ జనరల్ సెక్రటరీ సాయికుమార్ పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా ఖోఖో క్యాంపును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ జిల్లా ఖోఖో క్యాంపును గురువారం రోజు మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నారని అన్నారు. గురువారం నుంచి మూడు రోజులపాటు జరిగే ఖోఖో క్యాంపులో పాల్గొనే క్రీడాకారులకు సిబ్బందికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభించనున్నామని అన్నారు. నిర్మల్ జిల్లా క్రీడాకారులకు మంత్రి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. మూడు రోజులపాటు కొనసాగే క్యాంపులో క్రీడాకారులకి మరింత సలహాలు, సూచనలు అందిస్తూ నైపుణ్యాన్ని పెంచేదిశగా కృషిచేస్తారని అన్నారు. ఈనెల 28,29,30,31 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మన నిర్మల్ జిల్లా ఖోఖో జట్టు పాల్గొంటుందని తెలిపారు. క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. క్రీడాకారులు ప్రతిభకనబర్చి ప్రథమస్థానంలో నిలిచి జిల్లాకి, తల్లితండ్రులకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సలీమ్, అబ్దుల్ మతీన్, రఫీ, జావిద్, వ్యాయామ ఉపాధ్యాయులు పేట సెక్రటరీ భోజన్న, హజఫ్, సెక్రటరీ రమణరావు, పిడి భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఫుడ్‌ఫెస్టివల్ మేళా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెన్నెల డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో గురువారం రోజు ఫుడ్‌ఫెస్టివల్ మేళ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నెల డ్యాన్స్ అకాడమి డైరెక్టర్, డ్యాన్స్ మాస్టర్ ధనరాజ్ మాట్లాడుతూ వెన్నెల డ్యాన్సర్ అకాడమి విద్యార్థులు 100 మంది ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని, అలాగే వారితో పాటు వారి తల్లితండ్రులు, కళాకారులు కూడా పాల్గొన్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల పిల్లల్లో నూతన ఉత్సాహంతోపాటు ఆసక్తి కలుగుతుందని, వారిని మానసిక ధృఢత్వం, ఆత్మ విశ్వాసం కలుగుతుందని పేర్కొన్నారు. వెన్నెల డ్యాన్స్ డైరెక్టర్ ధన్‌రాజ్‌ను విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు.

# మురుగునీటి నాళాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :





రాబోయే వర్షాకాలం దృష్టా ముందస్తు చర్యల్లో భాగంగా మురుగునీటి నాళాల పూడికతీత పనులను రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశాల ప్రకారం గురువారం పరిశీలించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన మురుగునీటి నాళాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలోని నటరాజ్‌నగర్, ఈద్‌గాం, శివాజీచౌక్, మంచిర్యాల చౌరస్తా, వలు ప్రాంతాల్లోని ప్రధాన మురుగునీటి నాళాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా భారీ మురుగునీటి నాళాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం పేరుకుపోయాయని, వాటి ద్వారా నీరు ప్రవహించక దుర్గంధం వెదజల్లుతుందని, ముందస్తు చర్యల్లో భాగంగా పూడికతీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న వర్షాకాలంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు మురుగు కాల్వల పూడిక తీయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కమీషనర్ సివిఎస్ రాజు, డిఈ నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్‌లు రఫీ, మతిన్, సలీమ్, కాలనీవాసులు, మున్సిపల్ సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతుల గోస ప్రభుత్వానికి తగులుతుంది : కాంగ్రెస్

నెల్లికుదురు, మే 25, ప్రభాతవార్త

వరి,మొక్క జొన్నలు ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని చెప్పి, కొనుగోలు కేంద్రాన్ని రైతులు తెచ్చిన వరి,మొక్క జొన్నలను తేమ,తరుగు పేరుతో కాంటాలు కావడం లేదని, ఒకవేళ కాంటలైన తరలింపు లేకపోవడంతో రైతు గోస పడ్తున్నారని,రైతుల గోస ప్రభుత్వాని తగిలి రానున్న రోజుల్లో కేసీఆర్ కనుమరుగు కావడం తప్పదని మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు గౌస్ పాష అన్నారు.

నిర్మల్ వార్త

## నేడు బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

బీజేపీ నిర్మల్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని బాలాజీ బంకెట్ హాల్(రిలయన్స్ సూపర్‌మార్కెట్‌పైన)లో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ జిల్లా ఇంచార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా బాధ్యులు గంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమాదేవి, పార్లమెంట్ ప్రభారీ అల్జాపూర్ శ్రీనివాస్, సహ ఇంచార్జి మ్యాన మహేష్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్యలు పాల్గొంటారన్నారు. కావున ఈ సమావేశానికి జిల్లా పదాధికారులు, అన్ని మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు జన సంపర్క్ అభియాన్ మండల కమిటీలు, బీజేపీ ప్రజా ప్రతినిధులు(సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు) తప్పకుండా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధిహామీ కూలీలకు అవగాహన

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని ముద్గల్ గ్రామంలోని ఉపాధిహామీ కూలీలకు టీపీ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఇంకుడు గుంతల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రిలయన్స్ ఫౌండేషన్ సిఆర్పి ఎన్జివో ముధోల్ మండల కో ఆర్డినేటర్ రాథోడ్ గణపతి ఇంకుడు గుంతల అవసరం, ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతలు తయారు చేసుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దత్తాద్రి, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు. అదేవిధంగా రిలయన్స్ ఫౌండేషన్ చేసేటటువంటి కార్యక్రమం గురించి న్యూట్రి గార్డెన్‌పై కూడా అవగాహన కల్పించారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

ఖానాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంకు చెందిన సత్తనపల్లి సేవానాయక్ తాండాలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు సిఐ సంపత్ కృష్ణ తెలిపారు. ఈ తనిఖీల్లో కొర్రా కళావతి, బిలావత్ పద్మల వద్ద ఉన్న నిషేధిత గుడుంబా ఇద్దరి వద్ద చెరో ఐదు లీటర్లు లభించగా స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదుచేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్ తెలిపారు. అనంతరం ప్రజలకు ఎక్సైజ్ అధికారులు అవగాహన కల్పించారు. గుడుంబా తాగితే తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. దాని సేవించిన వారు మరణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో నిర్మల్ ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్, సిబ్బంది నరేందర్, గౌతం, వెంకటేష్, ఇర్ఫాన్, కల్పన పాల్గొన్నారు.

## వాడ బలిజ సేవా సంఘం 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**-వాడ బలిజల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలి**

**-బోడంకి చందు వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల పట్టణ కేంద్రం అండర్ బ్రిడ్జి దగ్గర బోడెంకి మహేష్ అధ్యక్షతన జిల్లా గౌరవాధ్యక్షులు ఎర్రోళ్ల మల్లయ్య వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ వాడబలిజలు పడవలు(ఒడలు) నడుపుతూ, చేపలు పడుతూ సాంప్రదాయం మత్స్యకార వృత్తిలో ఉన్నప్పటికి నదీతీర ప్రాంతాల్లో ఉండడం వల్ల నేటికి విద్య వైద్యం సామాజిక ఆర్థిక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని 2001 సంవత్సరంలో సంఘం ఏర్పాటు చేసి వాడ బలిజ సమస్యల పై పనిచేశామని వాడ బలిజలు కుల ధ్రువీకరణ పత్రాలకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకుంటే రెవెన్యూ వాళ్ల వాడ బలిజలకు కుల ధ్రువీకరణ సర్టిఫజకేట్లు కూడా కొన్ని చోట్ల ఇవ్వడం లేదని సాంప్రదాయం మత్స్యకారులలో వాడబలిజ సామాజిక ఆర్థిక రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని వీరి అభివృద్ధికి పాటుపడాలని, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మత్స్యకారుల సర్వేలో భాగంగా గ్లాస్ పార్టు రిపోర్టు కమిటీ ఒడ వార్ బోట్ మెన్, ఫిషర్ మెన్ అని తెలిపారని అన్నారు. గారె శంకర్ జిల్లా సీనియర్ నాయకులు మాట్లాడుతూ "ఒడ దాటే దాకా ఒడ మల్లన్న ఒడ దాటాక బోడ మల్లన్న" అనే సామెత ఎప్పుడు పుట్టిందో అప్పటి నుంచి వాడ(ఒడ) బలిజలు ఉన్నారని, మొదట స్కూలుకు వెళ్లే సమయంలో బడిపంతులు ఓ అంటే ఒడ అని చదువుకున్నామని, గుర్తు చేశారు. మత్స్యశాఖ వీరి అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు గగ్గూరి రాజేష్, పిట్టల దశరథం, ఎర్రోళ్ల రాజేష్, బొల్లె శ్రీనివాస్, గగ్గూరి రాజన్న, సత్తన్న, బద్ది దేవయ్య, జిల్లాల శ్రీనివాస్, చిక్కాల తిరుపతి, బొడంకి మనోజ్, కార్తికేయ, చెవుల సాయి, పానెం సృజన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్య, కళాశాల లెక్చరర్లు

మందమర్రి, ప్రభాతవార్త



కొత్తగూడెంలోని సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన సింగరేణి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన మంచి ఫలితాలు సాధించడం జరుగుతుందని కళాశాల లెక్చరర్లు ఎంఇ. నస్రీం, పుష్పలత, విమల, మొదలైనవారు పేర్కొన్నారు. గురువారం ఏరియాలోని కెకె-5గని పై కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రకృతికి విరుద్ధంగా బొగ్గు బావులలో పనిచేస్తూ తమ రక్తాన్ని చెమటగా మార్చి వేతనాలు పొందుతున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని తెలిపారు. సంపాదించిన డబ్బులు వారి పిల్లల ఉన్నత విద్య కోసం కార్పొరేట్ కళాశాలలకు ఫీజుల రూపంలో లక్షలు వెచ్చించి చేర్పిస్తున్నారు. అని తెలిపారు. కానీ సంగరేణి ఉద్యోగుల ఆడపిల్లల ఉన్నత చదువుల కోసం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన కళాశాలను మర్చిపోతున్నారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం ఉద్యోగుల పిల్లల అడ్మిషన్లు తీసుకోవాలని సంకల్పంతో సింగరేణి వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు దీనిని గమనించాలని అన్నారు. కళాశాలలో అన్ని ఫ్యాకల్టీకి సంబంధించి లెక్చర్లు నిరంతరం విద్యార్థుల విద్య పర్యవేక్షణ భద్రత ఉందని తెలిపారు. కళాశాలకు సంబంధించి పూర్తి వివరాలు గనుల డిపార్ట్‌మెంట్ల వద్ద ఉన్న సంక్షేమ అధికారి కార్యాలయాలను సంప్రదించి తెలుసుకోవచ్చు అని అన్నారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు కళాశాలకు సందర్శించి అడ్మిషన్లు కూడా పొందవచ్చన్నారు. ఈ ఉన్నత విద్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శంకరయ్య, రక్షణ అధికారి శ్రీకాంత్, సంక్షేమ అధికారి కార్తీక్, ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి తిరుపతి, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి మిట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

# బిఆర్‌లో మెరిసిన బెల్లంపల్లి సిఓఈ ఆణిముత్యాలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త






నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రకటించిన జేఈఈ మెయిన్స్ బిఆరన ఫైనల్స్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్సలేన్సీ బెల్లంపల్లి విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలతో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్ట్ విభాగంలో కళాశాల విద్యార్థి పొట్టల విష్ణు 97.82 పర్సంటైల్ జాతీయ స్థాయిలో 42వ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా అల్యూరి శివకుమార్ 96.28 పర్సంటైల్‌తో జాతీయ స్థాయిలో 86 వ ర్యాంకు సాధించాడు. కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకాగా ముగ్గురూ క్వాలిఫైడ్ కావడమే కాకుండా జాతీయ స్థాయిలో ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం విశేషం. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన బెల్లంపల్లి సిఓఈ మరోసారి తన సత్తాను చాటుకున్నదని ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అన్నారు. ఈ ర్యాంకుల ఆధారంగా దేశంలోనే అత్యున్నతమైన ఐఐటిలో బిఆర్క్‌లో ఇద్దరుకి సీటు వస్తుందని ఆయన తెలిపారు. గతంలోనూ బిఆర్క్ ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలోని తిరుచ్చిలో ఎన్ఐటి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా డిఆర్క్‌లో జాతీయ స్థాయిలో రాణించడం పట్ల ఆయన ఆనందరం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో అత్యుతత్తమ ర్యాంకులు సాధించి బెల్లంపల్లి సత్తాను చాటిన సిఓఈ విద్యార్థులను బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఫోన్ ద్వారా అభినందించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు కృషి విలువకట్టలేనిదని ఆయన అన్నారు. కళాశాలను ఉన్నత స్థాయిలో నిలబెడుతూ, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపాల్ సైదులును ప్రత్యేకంగా ఆయన అభినందించారు.

## ప్రారంభమైన డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని 42 గ్రామ పంచాయతీ పరిధిలో ఆయా గ్రామాల్లోని హెల్త్ సబ్ సెంటర్‌లో ఈనెల 25 నుంచి వచ్చే నెల జూన్ 10వ తేదీ వరకు డయేరియా కంట్రోల్ కోసం ఫోర్ట్‌నైట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని జైనథ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నయనతా అన్నారు.గురువారం మండల కేంద్రమైన జైనథ్ పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది గర్భిణులకు, మహిళలకు, గ్రామస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలో 15 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్లు, విటమిన్ ఏ సిరప్‌లను వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ వేణుగోపాల స్వామి, సుశీల, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## సీఎం కప్ జిల్లా స్థాయిలో దండేపల్లి మండల జట్టుకు రెండవ బహుమతి

దండేపల్లి, ప్రభాతవార్త



సీఎం కప్ కబడ్డి ఆటలో దండేపల్లి మండల జట్టు జిల్లా స్థాయిలో రెండవ బహుమతి సాధించింది బుధవారం రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో 18 మండలాల క్రీడాకారులు పాల్గొనగా దండేపల్లి మండలం రెండవ స్థానంలో నిలిచింది. ఆ జట్టు సభ్యులకు క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బాల్కసుమన్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, స్పోర్ట్స్ అథారిటి రాష్ట్ర చైర్మన్ అంజనేయులు గౌడ్, కబడ్డీ అసోసియేష్ జిల్లా అధ్యక్షులు రామ్ చందర్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ రాముల్ స్థానిక మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, బారాస నాయకులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో రెండవ బహుమతి సాధించిన దండేపల్లి మండల జట్టు క్రీడాకారులను ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, ఎంపీడీవో మల్లేశం, తాహసిల్దార్ హనుమంతరావు, ఎంపీవో సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ అరుణ్, భారత జాగృతి మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు చుంచు చందు, చింతపల్లి ఉపసర్పంచ్ అక్కల తిరుపతి అభినందించారు.

## సింగరేణి యాజమాన్యం వారి ఆధ్వరనయంలో ఉచిత వైద్య సేవలు

మందమర్రి, ప్రభాతవార్త




గురువారం మందమర్రి మండలం శంకర్‌పల్లి గ్రామంలో సింగరేణి సంస్థ మందమర్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనలరన మేనేజర్ జి.మోహన్ రెడ్డి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సోషల్ వెల్ఫేర్ యాక్టివిటిలో భాగంగా గురువారం శంకర్‌పల్లి గ్రామంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు బిపి షుగరు వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సదవకాశాన్ని గ్రామస్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం ఏ. రాజేశ్వర్ రెడ్డి, శంకర్ పల్లి గ్రామ సర్పంచు సదానందం, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, టిబిజికెఎస్ నాయకులు మిట్టపల్లి సూర్యనారయణ, కెకె గ్రూప్ ఏజెంట్ రాందాస్, డివై,సిఎంఓ డాక్టర్ ఉష, డాక్టర్ పి.జనార్థన్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్, పర్యావరణ అధికారి ప్రభాకర్, కెకె-5గని మేనేజర్ శంకరయ్య, డివైపిఎం మైత్రేయబంధు, శంకర్‌పల్లి గ్రామ ప్రజలు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్
వార్త

# వృత్తిదారుల ఆర్థిక సహకారం రూ.10లక్షలు పెంచాలి

**- రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి తులసిదాస్**

*సిర్పూర్(టి), ప్రభాతవార్త :*

సిర్పూర్(టి) మండల కేంద్రంలో ఆర్అండ్బి గెస్ట్ హౌజ్‌లో గురువారం రోజున విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తులసిదాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వృత్తిదారులను ఆర్థికంగా ఆదుకోవడానికి సహకారం ప్రకటించినందుకు ప్రభుత్వానికి అభినందనలు అన్నారు. తర తరాలుగా సేవ వృత్తులను నమ్ముమ్మకొని లక్షలాది కుటుంబాలు, వేలాది సంవత్సరాలుగా వెలకట్టలేని చాకిరి చేశారు. గత ప్రభుత్వాలు సంక్షేమ పరంగా ఆర్థిక పరంగా పట్టించుకోకపోవడం సామాజికంగా ఆర్థికంగా వృత్తిదారులు అత్యంత వెనుకబడి ఉన్నారని అనేక గణాంకాలు తెలిపాయి. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహకారం లక్షల రూపాయలతో ఇప్పుడున్న ఆధునిక సమాజంలో లక్ష రూపాయల పెట్టుబడితో స్వయం, ఉపాధి ఆధునీకరణ పెట్టుబడికి సరిపోలేదు. ఆ యొక్క ఆర్థిక సమకారాన్ని 10లక్షల వరకు పెంచి వృత్తిదారులకు ఆదుకోవాలని అన్నారు ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకం ఆధునిక ధోభిఘాట్‌ల నిర్మాణాలు కొంత ఉపాధికి అవకాశం కల్పించిందని అదే విధంగా రుణాలు వృత్తిదారులందరికి ఇవ్వాలని విధి విధానాలను పెంచి రాష్ట్ర ప్రభుత్వం వృత్తిదారుల సంఘాలతోటి సమావేశాలు జరిపి సమాచారాన్ని అభిప్రాయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజల వద్దకే మెరుగైన వైద్య సేవలు

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



గ్రామీణ ప్రాంత ప్రజల వద్దకే మెరుగైన వైద్య సేవలు చేపడుతున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తెలిపారు. గురువారం మండలంలోని శాపంగొంది గ్రామంలో కొనసాగుతున్న మొబైల్ హాస్పిటల్ మెడికల్ క్యాంపును సందర్శించారు. రోగులకు అందుతున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రం, జిల్లా కేంద్రంకు వైద్యసేవల నిమిత్తం రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో రూ. 2 కోట్లతో మొబైల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే వైద్యులు వెళ్లి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ మొబైల్ హాస్పిటల్ ద్వారా 258 మందికి చికిత్సను అందించినట్లు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో వైద్యులు సత్యనారాయణ, మేఘన, అమన్, ల్యాబ్ టెక్నిషియన్లు, స్టాఫ్‌నర్సులు, ఫార్మసిస్లుఉ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద రాజకీయాలను ఓడిద్దాం

**-ప్రజాగర్జనను విజయవంతం చేద్దాం**

**-ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*




కొత్తగూడెంలో జూన్ 4న జరిగే ప్రజా గర్జన విజయవంతం చేయాలని కోరుతూ ప్రజా గర్జన పోస్టర్లను విడుదల చేసిన సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేక దాసు మాట్లాడుతూ జూన్ 4 ఉదయం 8గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ నుండి సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగూడెంలో నిర్వహించే ఈ ప్రజగర్జన సభ దేశంలో మతత్వ రాజకీయాలను ఓడించడం కోసం దేశంలో మతాల మధ్య కులాల మధ్య చిచ్చు రేపుతున్న ఆర్ఎస్ఎస్, బిజేపి దొంగ రాజకీయాలకు స్వస్తి పలకాలని సిపిఐ ప్రజల్ని కోరుతుంది. ఈ రోజు దేశంలో ప్రజలకు పూర్తిగా అబద్ధపు విష ప్రచారాన్ని నింపుతూ దేశభక్తి అంటే 75 సంవత్సరాల స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా బల్క్ ఇస్ భాను కుటుంబ సభ్యులను హత్య, అత్యాచారం చేసిన 15 మంది నిందితుల్ని క్షమాభిక్ష పేరుతో వదిలేయడమేనా బిజిపి దేశభక్తి ప్రభుత్వ రంగంలో ఉన్న రైల్వే రంగాన్ని ఆదాని రైల్వే చేయడమేనా దేశభక్తి విమానయానం, నేవి, నవరత్న కంపెనీలను ప్రైవేటు వాళ్లకు అప్పుజెప్పడమేనా దేశభక్తి రైతులకు రుణమాఫిలు చేయకుండా కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు మాఫీ చేయడమే నా దేశభక్తి ఈ అబద్ధపు గొబెల్స్ ప్రచారం తోటి దేశాన్ని ఏలుతున్న బిజేపి దొంగ రాజకీయాల్ని ప్రజల్లో క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడానికి బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకట్ట వేసేందుకు ఈ ప్రజాగర్జన తోడ్పడుతుందని ఆశిస్తున్నాం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఉద్యమ సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా గర్జన విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరుతున్నాం అన్నారు.

# కొమురం భీం విగ్రహావిష్కరణకు హాజరైన బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*



బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో కొమురం భీం విగ్రహా ఆవిష్కరణకు హాజరైన బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొమురం భీం మనవడు సోనే రావు విగ్రహా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదే విధంగా నర్సాపూర్ సర్పంచ్ బాబురావు, నాయకులు విగ్రహా ఆవిష్కరణకు చాలా కష్టపడ్డారు. అదేవిధంగా కొమురం భీం ఆశయాలను ముందుకు కొనసాగించాలని వక్తలు తెలపడం జరిగింది. కొమురం భీం విగ్రహా ఆవిష్కరణలో పాల్గొనడం సంతోషంగా ఉందని బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, రాంచందర్, 3ఇంక్లైన్ ఎంపిటిసి, మాధవి పార్వత్ రావ్, పెండర్ యశ్వంత్, గుజ్జ కృష్ణా, బావనపల్లి స్వామి, మాజీ ఎంపీటిసి, అసంపల్లి నర్సయ్య, కనుకుంట్ల రాజేష్ న్యాయవాది సాయి కిరణ్, చెలుముల వెంకటేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గ్లైఫోసెట్ పట్టివేత

*దహెగాం, ప్రభాతవార్త :*

నిషేధిత గ్లైఫోసెట్ మందును పట్టుకున్నట్లు దహెగాం ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దహెగాం మండలంలోని రాళ్లగూడ గ్రామానికి చెందిన వగాడి సంతోష్ పై కేసు నమోదు చేశామని అన్నారు. ఎవరైనా నిషేధిత గ్లైఫోసెట్‌ను విక్రయించిన, సరఫరా చేసినా చట్టరిత్యా చర్యలు తప్పవన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడిన వ్యక్తుల వివరాలు పోలీసులకు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచటంతో పాటు వారికి తగిన ప్రోత్సాహం అందజేస్తామని ఎస్ఐ తెలిపారు.

# సబ్సీడిపై జీలుగా విత్తనాల పంపిణి

*దహెగాం, ప్రభాతవార్త :*



దహెగాం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 65శాతం సబ్సిడిపై మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, దహెగాం మండల జడ్పిటిసి రామారావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ జీలుగా విత్తనాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు,, బ్యాంకు బుక్ జిరాక్స్‌లు తీసుకురావాలని తెలిపారు. 30 కిలోల విత్తనాల పూర్తి ధర 2408 రూపాయలు, దీనికి ప్రభుత్వ సబ్సిడి 1565 రూపాయలు, రైతులు చెల్లించేది 843 రూపాయలు చెల్లించానలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శోభన్, వెన్నెల, సుస్మిత, దీపక్‌లు, పీఏసీఎస్ సీఈఓ బక్కయ్య, నాయకులు ప్రకాష్‌గౌడ్, మనోజ్, భీమన్న, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ (టి) మండలంలో బీజేపి పాదయాత్ర

*సిర్పూర్ (టి), ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలో మాకిడి జక్కాపూర్ హుడికిలి గ్రామాలలో గురువారం రోజున పాల్వాయి హరీష్‌బాబు గడప గడపకు పాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూముల పట్టాలు ఇస్తామని తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వం రైతుల రుణమాఫి చేస్తామని మాట తప్పారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే పేద వారందరికి ఇండ్లు కట్టిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తుందని ప్రజలు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు కొంగ సత్యనారాయణ, సిర్పూర్ మంలడ అధ్యక్షులు ఎల్ములు శంకర్, ఉప సర్పంచ్ ఆనంద్, కిరమరే శ్యామ్‌రావు, చౌదరి భగవాన్, కెరమెరి వికాస్ బనార్కర్ సాయి, రాచర్ల మహేష్, దందర శంకర్, చౌదరి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలనుసద్వినియోగం చేసుకోవాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్విని యోగం చేసు కోవాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్య సేవల కోసం సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం వాంకిడి మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన నారాయణకు రూ. 60 వేలు, బెండరా గ్రామానికి చెందిన నన్నయ్యకు రూ. 28వేలు, ఆసిఫాబాద్ మండలలోని మానిక్‌గూడ గ్రామానికి చెందిన మంగుకు రూ. 16 వేలు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిదులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలన భారతదేశ స్వర్ణయుగం

**-బీజేపీ జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్**

**-రైతులను ఆదుకోవాలని బీజేపీ తీర్మానం**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాలను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తీర్మానం చేసింది. గురువారం స్థానిక వజ్రా ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్ మాట్లాడారు. నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం కీర్తి ప్రతిష్టలు ఉన్నత శిఖరాలను చేరాయన్నారు. దేశంలోని సూపరిపాలన స్వర్ణ యుగానిన తలపిస్తుందన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ మాట్లాడారు. ఈనెల 23వ తేదీ నుంచి జిల్లా కార్యవర్గ సమావేశాలు ప్రారంభం కావాల్సి ఉండేది కానీ అధిక ఎండల, సభా మండపాల కొరత వల్ల ఆలస్యంగా నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే వారిని చైతన్యం వంతులుగా చేయాలన్నారు. అనంతరం జిల్లా అధికార ప్రతినిధిగా చిలుకూరి జ్యోతిరెడ్డిని నియమించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆదినాథ్, వేణుగోపాల్, అయ్యన్నగారి భూమయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా పశువైద్యశాలకు వెళ్లే దారి

**-పట్టించుకోని అధికారులు**

నేరడిగొండ,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పశువైద్యశాల చిన్నపాటి వర్షానికి గుంతలలో వర్షం నీరు నిండి వెళ్లడానికి ఇబ్బందికరంగా మారింది. పశువైద్యశాలకు వెళ్లే దారిలోనే గేటు వద్ద గుంతలు పడి నీరు నిండడంతో దాటలేని పరిస్థితి ఏర్పడింది. పలుమార్లు పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు. కనీసం ఇప్పుడైనా స్పందించి పశువైద్యశాల ఆవరణంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా గుంతలు లేకుండా బాగు పర్చాలని పై అధికారులను పశువైద్యశాల సిబ్బంది కోరారు. ఇలాగే ఉంటే రాబోయేది వర్షాకాలం వైద్యశాల గేటు తీయడానికి కూడా ఆస్కారం లేకుండా మారిపోతుందని వాపోయారు. కనీసం ఇకనైనా వైద్యశాల ఆవరణకు బాగుపర్చేలా చూడాలని కోరారు.



# లారీని ఢీ కొన్న బస్సు

**ప్రయాణికులకు స్వల్ప గాయాలు**

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సర్వీసు రోడ్డుపై లారీని బస్సు ఢీ కొట్టింది. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ నుంచి ఆదిలాబాద్‌కు వెళ్తున్న బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వలన నేరడిగొండ మండల కేంద్రంలో లారీని ఢీ కొట్టింది. గురువారం ఉదయం 9గం టల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సర్వీస్ రోడ్డుపై లారీ నియమిత వేగంతో సాగుతున్నప్పుడు వేగంగా వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు లారీని వెనుక నుంచి ఢీ కొట్టింది. అదృష్టవశాత్తు బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఏఎస్సై కాల్లె రమేశ్,కానిస్టేబుల్ రమేశ్, శంకర్, దినేష్ ట్రాఫిక్‌ను క్లియర్ చేసి గాయాలైన ప్రయాణికులను అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఎస్సై కల్లె రమేశ్ మాట్లాడారు. విచారణ జరిపించి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ ప్రమాదం జరగడానికి కారణం ఆర్టీసీ డ్రైవర్ అని ప్రజలు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

# ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అవగాహన సదస్సు

ఇంద్రవెల్లి,ప్రభాతవార్త:

ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మా తోట ప్రాజెక్టు ద్వారా జీవన ఉపాధి పొందిన లబ్దిదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం దొంగర్ గావ్ గ్రామంలో నాబార్డు ఆర్థిక సహకారంతో మా తోట ప్రాజెక్టు ద్వారా గిరిజన నిరుపేద కుటుంబాలకు జీవన ఉపాధి పథకం ద్వారా గొర్రెలు మేకలు పొందిన రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా డాక్టర్ నారాయణరెడ్డి రిటైర్డ్ జిల్లా అధికారి పాల్గొన్నారు. ఈ మేరకు మేకలు, గొర్రెలు పోషణ ద్వారా వాటికి వచ్చే రోగాల నివారణా పద్ధతులు గురించి రైతులకు సలహా సూచనలు అందిస్తూ ప్రసంగించారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ గారులే సంతోష్, కో ఆర్డినేటర్ సోనారే సంతోష్, పెందూర్ బండు లబ్దిదారులు పాల్గొన్నారు.



# జోరుగా సాగుతున్న అభివృద్ధి పనులు

**-మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్**

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. స్థానిక 34వ వార్డు పరిధిలోని శాంతినగర్‌లో గురువారం ఆయన వార్డులో కాలినడకన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, కరెంట్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు కలమరుగుల సంతోష్, కట్కం మహేష్, సానిటరీ ఎస్సై నరేందర్ ఉన్నారు.

# నాగ్‌పూర్ దీక్షా భూమి బౌద్ధ శిక్షణ కేంద్రానికి 5 క్వింటాళ్ల బియ్యం అందజేత

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

దీక్ష భూమి నాగపూర్ వారి ఆధ్వర్యంలో నడిచే బౌద్ధ శిక్షణ కేంద్రానికి 5 క్వింటాళ్ల బియ్యాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తరపున గురువారం కౌటాల ఎంపిపి విశ్వనాథ్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీవీ ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ సునీల్ నాగ్‌పూర్‌లోని దీక్ష భూమి కేంద్రాన్ని సందర్శించి ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు.



## ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# సభా కరపత్రాల విడుదల

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్‌లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉట్నూర్ బహుజన నాయకులతో కలిసి ఆదిలాబాద్ అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు రత్నాజాడే ప్రజ్ఞాకుమార్, నాగసేన్ తదితరులు విడుదల చేశారు. ఈసందర్భంగా బండి విజయ్‌కుమార్ మాట్లాడారు. మనం రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్నామంటే దానికి కారకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఎంతగానో ఉన్నదని, మనం అంబేద్కర్‌ను చూడలేకపోయిం కానీ ఆయన వారసుల ఆదిలాబాద్ రావడం ఆనందకరమన్నారు. జూన్ 6న అంబేద్కర్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ అంబేద్కర్ వాదులు సుభాష్ బొంకంటి మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత, నేతకాని యువసేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కామెరి పోశన్న పాల్గొన్నారు.

# ఘనంగా బిరయ్య పట్నాలు పండుగ

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండలంలోని హనుమాన్‌నగర్‌లో బిరయ్య పట్నాలు పండుగకు ఉట్నూర్ జడ్పీటీసీ చారులత రాథోడ్‌కు మహిళలు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తుల వారి సమస్యలు చెప్పగా గుడికి లైటింగ్, నీళ్ల సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బుగొండ బిరయ్యకుల పెద్దస్తుడు ఇరుముల రాజన్న, ఇరుముల మల్లేష్, నారాయణ, జెడ సిద్ధయ్య పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ మండలంలోని తాండ్రాకు చెందిన బాబేలే కాశినాథ్ ఐదు రోజుల క్రితం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో జీవవైవిధ్య కమిటీ సభ్యులు మర్సకోల తిరుపతి, బాబాపూర్ సర్పంచ్ చిత్రం విశ్వనాథ్, కేంద్రే రమేష్, గిత్తె దత్తా పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని టక్కు గూడాకు చెంది న తొడసం లక్ష్మణ్ కుమారుడు భగవంతు రావు, ఉప సర్పంచ్ వివాహానికి జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడా జగన్; జీవవైవిధ్య కమిటీ సభ్యులు మర్సకోల తిరుపతి, మాజీ ఎంపీటీసీ సిడ్డం రాజేశ్వర్,ఆత్రం తిరుపతి, కనక సంతోష్, ఆడా మాన్కు పటేల్ ఉన్నారు.

# బుద్ధుని మార్గంలో పయనించాలి

**-బీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



సమాజంలో ప్రతీ ఒక్కరు బుద్ధుని మార్గంలో నడుచుకొని శాంతి సామరస్యాలతో మెలగాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో త్రిరత్న బుద్ధ విహార్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి చెడు చేయకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి సన్మార్గంలో పయనించాలని బుద్ధుడు బోధించాడని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహనీయుల జీవిత చరిత్ర తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పి నాయకులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అంబేద్కర్ వాదులు, బుద్ధిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి జిల్లా ఇంచార్జి సిడం గణపతి, బీఎస్పి సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్, వసంత్‌రావు, వెంకటేష్, గీత, దేవిక, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 8న సెస్ వార్షిక మహాసభ

**- గ్రామ ప్రాతినిధ్య సభ్యులు విజయవంతం చేయాలి**

**- సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామరావు**

*సిరిసిల్ల బ్యూరో, మే 25, ప్రభాతవార్త :*




వచ్చే నెల 8న సహకార విద్యుత్ సరఫరా సంఘం 49వ వార్షిక మహాసభ నిర్వహిస్తున్నట్లు సెస్ చైర్మన్ చిక్కాల రామరావు వెల్లడించారు. గురువారం సిరిసిల్ల సెస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 8న ఉదయం 10 గంటలకు స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో 2018 నుంచి 2022 వరకు అడిట్, జమ, ఆస్తి అప్పుల పట్టికలు ఆమోదం, 2018 నుంచి 2020 వరకు అంచనా బడ్జెట్ వాస్తవ ఆదాయ వ్యయాలను ఆమోదించేందుకు ఎజెండాలో పొందుపర్చినట్లు తెలిపారు. 2018 నుంచి 2022 వరకు కొత్తగా చేర్చుకున్న సభ్యులకు కేటాయించిన వాటాను ఆమోదం, 2023-24 అంచనా బడ్జెట్‌కు ఆమోదం తెలుపుటకు మహాసభ ఆమోదం కోసం ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇకపై ఎన్‌పిడిసిఎల్ అనుసరిస్తున్న విదానాలను సెస్‌లో అమలు చేయుట, సెస్ పరిధిలో వినియోగదారులకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు న్యూఢిల్లీ ఆర్ఈసి రుణం లేని పక్షంలో ఏదైనా సంస్థ ప్రాజెక్ట్‌ను చేపట్టేందుకు మీటర్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం కోసం మహాసభలో ప్రవేశపెడుతున్నట్లు చైర్మన్ రామరావు తెలిపారు. సంస్థ పరిధిలోని సెస్ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటి స్థానంలో కొత్తగా నిర్మించడం, ప్రస్తుతం అమలులో ఉన్న సెస్ ఉద్యోగుల అన్ని సర్వీసు నియమ నిబంధనలను రద్దుచేస్తూ ఉద్యోగుల నూతన సర్వీస్ నిబంధనలు, స్టాపింగ్ ప్యాటర్న్ మహాసభ ఆమోదం కోసం పొందుపర్చడం జరిగిందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు అవసరమైన సిబ్బందిని ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించేందుకు , పాలకవర్గ సభ్యుల సిట్టింగ్ పీజు పెంచుటకు మహాసభ ఆమోదం కోసం ప్రవేశపెడుతున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే నెల 8న గురువారం నిర్వహిస్తున్న మహాసభను గ్రామ ప్రాతినిధ్య సభ్యులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సెస్ ఎండి రామకృష్ణ, ఆకౌంట్స్ ఆఫీసర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకెట్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

దళిత బంధులో జరగుతున్న అవీనితిని ప్రశ్నించిన దళిత న్యాయవాది యుగెందర్‌పై తుంగతుర్తి ఎంఎల్ఏ గాధం కిషోర్ అనుచరులు దాడిచేయడాన్ని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం గురువారం తీవ్రంగా ఖండించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..దళిత బంధులో అవినీతి జరిగిందని స్వయాన ముఖ్యమంత్రి అంగికరించి అవినీతికి పాల్పాడిన ఎంఎల్ఏల చిట్టా తన చేతిలో ఉందని ప్రకటించారని తెలిపారు. అదే విషయాన్ని ప్రస్తావించిన దళిత న్యాయవాదిపై ఎంఎల్ఏ అనుచరులు దాడికి పాల్పడడం సోచనీయం అన్నారు. రాజకీయ తప్పిదంగా అర్హులైన దలితులందరికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఎమ్మార్పిఎస్ కొడుకులకు కూడా దళిత బంధు ఇచ్చామని ఒక దళిత ఎమ్మెల్యేగా ఉండి దళితులపై పరుషపదజాలం వాడడం సమర్థనీయం కాదన్నారు. అనుచరుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న న్యాయవాదికి మెరుగైన వైద్యం అందించి దాడికి పాల్పడిన వారిని తక్షనమే అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు. తుంగతుర్తి ఎంఎల్ఏ గాధరి కిషోర్ నియోజకవర్గంలో శాంతి బద్రల సమస్యను సృష్టించడం సరికాదన్నారు. ప్రశ్నిస్తున్న నాయకులు, జర్నలిస్టుల, మేదావుల మీద దాడి చేయడం విచారకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ తగిన చర్యలు తీసుకోవలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దోసల ప్రేమ్‌కుమార్, లక్కం బాబు, రాకేష్, పిట్ల రవి, సత్యం, ఎగదండి రాజేందర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాలు ఎమ్మార్పీ ధరకే అమ్మాలి

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



ఎరువులు విత్తనాలు ప్రభుత్వం నిర్ణయించిన రేట్‌కి అమ్మాలని పెద్దపల్లి జిల్లా ఏడిఏ శ్రీనాథ్ అన్నారు. గురువారము కాల్వశ్రీరాంపూర్ మండల పరిధిలోని రైతు వేదిక నందు కాల్వ శ్రీరాంపూర్,ఓదెల విత్తన,ఎరువుల, పురుగు మందుల వ్యాపారుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలని వ్యాపారులకు సూచించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుంటే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు,ఎరువులు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు,ఎరువుల అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. మండల వ్యవసాయాధికారి నాగార్జున మాట్లా డుతూ వ్యాపారులు తనయొక్క బిల్ బుక్ అలాగే స్టాక్ ప్రతి రోజు విధిగా అప్టేట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ,వ్యాపారులు పాల్గొన్నారు.

# బుద్ధుడి బోధనలు అనుసరణీయం

**- జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

**-అంకుసాపూర్‌లో త్రిరత్న బుద్ధ విహార్, గౌతమ బుద్ధుడి విగ్రహావిష్కరణ**

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*





గౌతమ బుద్ధుడి భోధనలు అనుసరణీయమని ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రశాంత జీవనం గడపాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో త్రిరత్న బుద్ధుని విగ్రహ ప్రతిష్టాపన, అంబేద్కర్ భవన్ ప్రారంభోత్సవం, గ్రంథాలయ ప్రారంభ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించి గౌతమ బుద్ధుడి విగ్రహం వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు చూపిన బాటలో నడస్తూ ఆ మహనీయుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలా కృషిచేయాలని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన జడ్పీ వైస్‌చైర్మన్‌కు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, అంబేద్కర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆవరణలో వాణిజ్య గదుల బహిరంగ వేలం

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ పట్టణ పురపాకల సంఘ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన వాణిజ్య గదులను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు గురువారం మున్సిపల్ కమీషనర్ అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 9 గదులను అద్దె ప్రాతిపదికన 5 సంవత్సరాల లీజుకు ఇచ్చుటకు జూన్ 6వ తేదీ మంగళవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు మున్సిపల్ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని వేలంలో పాల్గొనే వారు ఈనెల 29 నుండి జూన్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు రూ. 25 వేల రూపాయలను మున్సిపల్ కార్యాలయం నందు డీడీ లేదా నగదు రూపంలో చెల్లించాలని అన్నారు. వేలంలో షాపు రూం పొందిన వ్యక్తి గుడ్‌విల్ కింద రూ.2,04,570 (నాన్ రీఫండబుల్) 15 రోజుల్లో కార్యాలయంలో చెల్లించి అగ్రిమెంట్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి రిజర్వేషన్ ప్రకారం ఎస్సీకి 1, ఎస్టీకి 1 చొప్పున షాపు రూంను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, రూం పొందిన వ్యక్తి 15 రోజుల్లో గుడ్‌విల్‌కింద రూ. 2,04,570 చెల్లించనిచో అట్టి పాటను రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. నియమనిబంధనల కొరకు ఆఫీస్ పనివేళల్లో సంప్రదించాలని వారు కోరారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరుకు ఎమ్మెల్యే హామీ

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

ఎలిగేడు మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని గురు వారం ఎలిగేడు ఎస్సీకాలనీ నాయ కులు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కలవగా వెంటనే స్పందించి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు ప్రోస్టింగ్ కాపీ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవ్వంపల్లి చంద్రయ్య,దుర్గయ్యలతో పాటు ఎస్సీకాలనీవాసులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు కావడం హర్షణీయం

**- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ పట్టణాభివృద్ధికి 320 కోట్ల నిధులు మంజూరు కావడం హర్షనీయమని, వెనుకబడిన జిల్లా అనే ముద్రను చెరిపివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని పలు వివరాలను వెల్లడించారు. అనంతరం పట్టణాభివృద్ధి కోసం భారీ ఎత్తున నిధులు మంజూరుతో పాటు రిమ్స్ లో అసిస్టెంట్



ప్రొఫెసర్ల కేటాయింపు పట్ల ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. జై తెలంగాణ జై కేసీఆర్ నిదానాలతో నేతలు హోరెత్తించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోనూ ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని కోరనున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోనే కేవలం తొమ్మిది మున్సిపాలిటీలకు భారీ మొత్తంలో నిధులు మంజూర య్యాయని, అందులో ఆదిలాబాద్ ఉండడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రజా ఇక్కట్లను దూరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రెడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణాధ్యక్షుడు అజయ్, ఎంపీపీలు మార్శెట్టి గోవర్ధన్, గంద్రత్ రమేశ్ పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో పని చేద్దాం

**- ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురేద్దాం**
**- మాజీ మంత్రి చిల్కూరి రాంచంద్రారెడ్డి**

ఆదిలాబాద్,ప్రభాతవార్త:

ఆదిలాబాద్ నియోజక వర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టి కృషితో ఆదిలాబాద్ నియోజక వర్గ నాయకులను, కార్యకర్తలు భుజంతట్టి వారి అడుగులో అడుగు వేస్తూ నడిపించాల్సిన బాధ్యత నియోజక వర్గ నాయకుల అందరిపై ఉందని ఆదిలాబాద్ నియోజక వర్గ నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రి రాం చంద్రారెడ్డి దిశానిర్దేశం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 26 నుంచి ఆదిలాబాద్ నియోజక వర్గం జైనథ్ మండల కేంద్రంలోని బెల్లూరి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో వరంగల్ రైతు డిక్లరేషన్ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కార్యక్రమాలను అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర వేసే ందుకు సమిష్టిగా కృషి చేద్దామన్నారు. అధిష్టానం ప్యార సూట్ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వదని, కాంగ్రెస్ పార్టీని లాయల్‌గా ఉన్న అభ్యర్థికే అధిష్టానం టికెట్ వస్తుందని డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరం పని చేద్దామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత స్పష్టం చేశారు.



ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావ్, ప్రధాన కార్యదర్శులు ఖదే సంతోష్, షైక్ ఖలీం ఉన్నారు.

# కోణంపేటలో "కమ్యూనిటీ కాంటాక్ట్" ప్రోగ్రాం

**-ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత**
**-అనుమానాస్పద వ్యక్తులు కనిపించినల్లయితే సమాచారం**
**సీఐ రాజ్ కుమార్ గౌడ్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

నెన్నల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోణంపేట గ్రామంలో గురువారం రోజు ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో సీఐ రాజ్‌కుమార్ గౌడ్, ఎస్ఐ శ్యామ్ పటేల్ 20 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరి గిందని అన్నారు. ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ "నేరాల నిర్మూ లన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ అని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్థులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడకూడదని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసుజ్‌లకు స్పందిచవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ రాజ్‌కుమార్ గౌడ్, నెన్నెల ఎస్ఐ శ్యామ్ పటేల్, బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 37వ రోజుకు చేరుకున్న వీవోఏల సమ్మె

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యా లయం ముందర వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 37వ రోజుకు చేరుకుంది. వీవోఏల సంఘం బా ధ్యులు మాట్లాడుతూ వీవోఏ లకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని కోరారు. అదేవిధంగా సాధారణ భీమా, ప్రమాదభీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల

**ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు దృవపత్రాల పరిశీలన**

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 16న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం మొత్తం 100 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపిక జాబితా పాఠశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు ఒరిజనల్ టిసి, బోనఫైడ్,కుల దృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2 ఫోటోలతో పాటు 2 సెట్లు జిరాక్స్ కాపిలతో దృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా హాజరు కాని విద్యార్థులు అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

# వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:



పెండల్‌వాడ ఎంపీటీసీ కాసర్ల అశోక్ కమార్తె వివాహం ఆదిలాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్ చెందిన ఎన్నం నందుకుమార్ కుమారునితో పద్మనాయక గార్డెన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యే జోగురామన్న హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్ట ప్రహ్లాద్, జైనథ్ మండల జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, ఆదిలాబాద్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ మోర ఆశన్న, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి రమేశ్, ఆదిలాబాద్ తాలుకా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు అనుముల ఊశన్న ఉన్నారు.

# తాగునీటి కోసం ఇక్కట్లు

**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**
**-ఇబ్బందుల్లో గ్రామస్తులు**

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని గాజిలి(సెర్‌గూడ) గ్రామంలో తాగునీటి కష్టాలు నెలకొన్నాయి. మిషన్ భగీరథ నీళ్ల సరిగ్గా సరఫరా కావడం లేదు. దీంతో ఈ గజిలి గ్రామాల ప్రజలు తాగునీటికి తహతహలాడుతున్నారు. గజిలి గ్రామ సమీపంలోని వ్యవసాయ బోరుబావి నీటిని తీసుకొచ్చి తాగాల్సి వస్తుందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ఈవిషయమై మిషన్ భగీరథ శాఖ ఈఏ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్ల సక్రమంగా సరఫరా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుమ విద్యార్థులకు పురస్కారాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కురుమ ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీ డియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుమ విద్యా ర్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జెట్ల రాజారాం మాట్లాడుతూ కురుమ విద్యార్థులు విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని, బాలికల విద్యకు ప్రోత్సా హం అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో కురుమ సంఘ భవనంకు స్థలం మంజూరు చేయాలన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి , వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించినందున తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జీవితగాథ, ఆత్మ బలిదానాన్ని పాఠ్యపుస్తకాల్లో పాఠంగా ముద్రించాలని కోరారు. జిల్లాలో కురుమలకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమలో కురుమ సంఘ సభ్యులు లింగన్న, రమాదేవి, సంజీవ్, సాయినాథ్, దేవన్న, భోజారాం, మల్లేష్, భోజన్న, అవర్గ ముత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.